# క్రై⊕ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 154 ప్రకాశం, గురువారం 05- 03 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



**రిపోర్టర్లు కావలెను**

క్రై⊕ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: **98497 07349**


### క్రైమ్ కౌంటర్ దినపత్రిక. ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం.






వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో దారి పొడవున ప్రయాణించే బాటసారులకు. దాహార్తిని తీర్చే టందుకు ఉమ్మడి రాష్ట్రాల క్రైమ్ కౌంటర్ దినపత్రిక సి ఈ ఓ అండ్ ఎడిటర్ . ప్రముఖ పారిశ్రామికవేత్త కటికల వరప్రసాద్ .ఆధ్వర్యంలో మంగళవారం . మార్చి.3.2026. రోజున సత్తనపల్లి పట్టణము నరసరావుపేట రోడ్డులోని పరివర్తన ఎదురుగా ఉన్న క్రైమ్ కౌంటర్ దినపత్రిక కార్యాలయం దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేశారు.

చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా. ఎం ఈ ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు .గరికపాటి హిట్లర్ హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గరికపాటి హిట్లర్ మాట్లాడుతూ ఎండలు తీవ్రత దృష్ట్యా దాహముతో ఇబ్బంది పడే వాళ్లకు ముఖ్యంగా. వృద్ధులకు. మహిళలకు. బాటసారులకు .యాచకులకు. ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు త్రాగు నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి. పల్నాటి ప్రాంతంలో మొట్టమొదటి చలివేంద్రం కావడం గొప్ప విశేషమని ఆయన అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన క్రైమ్ కౌంటర్ దినపత్రిక అధినేత కె.వి. ప్రసాదు ను అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి గొప్ప సేవా కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేయాలని కొనియాడారు. ఎం ఈ ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ. ఎండాకాలంలో చలివేంద్రం అనేది ప్రజలకు దాహార్తిని తీరుస్తుందని ఇంత పెద్ద సేవ కార్యక్రమము చేపట్టిన కె.వి ప్రసాద్ గొప్ప మహనీయులని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదుగుతూ మానవసేవే మాధవసేవ అని సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ. ప్రజా క్షేమమే అంతిమ లక్ష్యమని. ప్రజలపై జరుగుతున్న దాడులను. వివేక్షతను అరికట్టడానికి క్రైమ్ కౌంటర్ అనే దినపత్రికను స్థాపించి. భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరులకు సమ న్యాయం జరగాలని. వాళ్ల పక్షాన



నిలబడి. పత్రిక ద్వారా చైతన్యం తీసుకొని రావడం గొప్ప విషయము అని అన్నారు. ఈ చలివేంద్రం ద్వారా ఎంతో మందికి దాహార్తి తీరుతుందని. వాళ్ల దీవెనలతో క్రైమ్ కౌంటర్ దినపత్రిక .యజమాన్యం అంచలంచలుగా ఎదుగుతారని ఈ సందర్భముగా తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎం ఈ ఎఫ్ సభ్యులు అందరికీ కె.వి.ప్రసాద్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము లో క్రైమ్ కౌంటర్ దినపత్రిక. విలేకరులు. మిత్రులు. బంధువులు. అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# జాతీయ విశిష్టసేవ పురస్కారం అందుకున్న డాక్టర్ కె.శృతి



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**ఎల్ సి ఈ ఎస్ కళా నిలయం ఒంగోలులో జరిగినజాతీయ పురస్కార వేడుకలలోమానవ హక్కుల పరిరక్షణ కమిటీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కే శృతి జాతీయ విశిష్ట సేవపురస్కారం అందుకున్నారు అన్నారు. నగరంలోని కేశవ పేట లో ఉన్న శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో జరిగిన ఆధ్యాత్మిక సాంస్కృతిక , పూలమాలలతో అలంకరించి.మంత్రోచ్చారణల మధ్య ఘనంగా సన్మానించారు.ఎన్నో సంవత్సరాలుగా సుదుర్గమైన సేవలు అందిస్తూ ఎందరీ కో స్పూర్తిగా నిలిచారని .. కొనియాడారు.మహిళల అభ్యున్నతి కోసం మానవ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ అందరికోసం పూర్తిగా నిలిచిన డాక్టర్ కె శృతి సేవలు అనన్య సామాన్యమని అన్నారు..ప్రతి ఒక్కరూ డాక్టర్ కే శృతి నీ ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. మహిళలకు బాలికలకు తన వంతు ప్రోత్సాహం అందిస్తూ సామాజి సేవా రంగంలో డాక్టర్ కే శృతి చేస్తున్న సేవలను ఎందరికి స్పూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజ సేవ వైపు మగ్గు చూపాలని ఆధ్యాత్మిక సేవా రంగాలలో చిన్నారులను బాల్యం నుండి భాగస్వాములు చేసి వారికి ప్రోత్సహించడం గొప్ప విషయం అని అన్నారు ఈ వేదికపై నన్ను గౌరవించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలను తెలిపారు. బుచ్చేశ్వర్ రావుచేస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారుజాతీయ పురస్కార వేడుకలలోనేషనల్ డైరెక్టర ఇండస్ట్రియల్ రిలేషన్స్ వర్కర్స్ బోర్డ్. షేక్ సిద్ధాంబి కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ . కొలకలూరి రవిబాబు,సెక్రెటరీ బుచ్చేశ్వర్ రావు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కే శృతి, నేషనల్ డైరెక్టర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ వర్కర్స్ బోర్డ్ సిద్ధాంబి , ఐసిడిఎస్ సిడిపిఓ.. కళ్యాణి వర్మ ఒంగోలు, ఒంగోలు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, డాక్టర్ మద్దాలి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ సి ఈ ఎస్ వేడుకలు సేవా పురస్కారములు





**ఒంగోలు క్రైంకౌంటర్ ప్రతినిధి,** నగరంలోని కేశవస్వామిపేట వద్ద శ్రీప్రసన్న చెన్న కేశవ స్వామి ఆలయంలో జాతీయ పురస్కార వేడుకలు ఎస్ ఎల్ సి పి ఎస్ కళానిలయము ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆధ్యాత్మీక సేవా సంస్థ ఆద్వరశీలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సంస్థ సెక్రటరీ కె.బుచ్చెశ్వర్ రావు అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు సేవా పురస్కారం అందుకున్న సామాజికవేత్త , సీనియర్ జర్నలిస్ట్ కంచర్ల మల్లికార్జున రావు మాట్లాడుతూ సేవా సంస్థ సెక్రెటరీ బుచ్చెశ్వర్ రావు భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలనునిర్వహించాలని సూచించారు. ఆయనకు ఆరోగ్య ,ఐశ్వర్యంలను ప్రసాదం చాలని చెప్పారు. పలువురిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ కమిటీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కే శృతి,.నేషనల్ డైరెక్టర ఇండస్ట్రియల్ రిలేషన్స్ వర్కర్స్ బోర్డ్. షేక్ సిద్ధాంబి కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ . కొలకలూరి రవిబాబు, సెక్రెటరీ బుచ్చేశ్వర్ రావు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కే శృతి, నేషనల్ డైరెక్టర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ వర్కర్స్ బోర్డ్ సిద్ధాంబి , ఐసిడిఎస్ సిడిపిఓ,కళ్యాణి వర్మ., ఒంగోలు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, డాక్టర్ మద్దాలి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి





**పామూరు, మార్చి 4, క్రైం కౌంటర్** మాజీ ముఖ్యమంత్రి,వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు ,మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.విశాఖపట్నం జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని ఎయిర్ పోర్ట్ లో జిల్లా పార్టీ అధ్యక్షుడు కె కె రాజు తో కలిసి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ రాజకీయ పరిస్థితుల పై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి ,గాజువాక ఇంచార్జ్ దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లా విజయ ప్రసాద్ ,విశాఖ డిప్యూటీ మేయర్ కే సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాలశ్రీనివాసరావు,యువజన నాయకులు, ఆదిత్య శైలేష్ ,వైసీపి ప్రచార విభాగం నాయకులు నాగేంద్ర,తదితరులు ఉన్నారు .

# నారా లోకేశ్ ఆహ్వానంతో కుటుంబ సమేతం..కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్** ప్రతినిధి,అమరావతి, ఉండవల్లి నివాసంలో యువనాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ అందించిన ఆత్మీయ స్వాగతం, చూపించిన ప్రేమాభిమానాలు తమను ఎంతో హత్తుకున్నాయని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. బిజీ షెడ్యూల్‌లో సమయం కేటాయించి అందరితో ఆప్యాయంగా ముచ్చటించడం ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.ఉమ్మడి నెల్లూరు జిల్లా అభివృద్ధి, ప్రజాసంక్షేమ అంశాలపై స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిగాయి. మంత్రి నారా లోకేశ్ కు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు.

# రోడ్ ప్రమాదం లో వ్యక్తి మృతి



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** మండలంలోనికొండముడుసుపాలెం జంక్షన్ పడమరవైపు... జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. జామాయిల్ కర్ర తాట తీసే వాహనం నిలిపి ఉండగా, వెనకనుంచి కారు ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న చాంద్ బాషా సంఘటన స్థలములో మృతి చెందారు. ఆదిశేషారెడ్డి వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలు వైద్యశాలకు తీసుకువెళ్లారు. మృతి చెందిన వ్యక్తి సొంతూరు పామూరు దగ్గర గోపాలపురం. ఇద్దరూ కనిగిరి సొసైటీ బ్యాంకులో ఉద్యోగులుగా తెలుస్తోంది. వీరిద్దరూ ఒంగోలు నుంచి పామూరు వెళుతూ ప్రమాదానికి గురీయ్యారు.

# రుణాలను సద్వినియోగం చేసుకోవాలి!



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న బ్యాంకు సౌకర్యాలు ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా మిషన్ శక్తి 20 రోజుల ప్రోగ్రాంలో భాగంగా కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలంలో సిడిపిఓ కే ఉషారాణి మేడం ఆదేశాల మేరకు మండలంలోని వెలుగు కార్యాలయం నందు పొదుపు సంఘాలకు సంబంధించిన లీడర్స్ కు ఆర్థిక అక్షరాస్యత గురించి బ్యాంకు రుణాల గురించి అవగాహన కార్యక్రమము బుధవారం జరిగిశీది. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు .గ్రూపులో సక్రమంగా సరైన పద్ధతిలో ప్రతినెలా బ్యాంకులకు కట్టాల్సిన వాయిదాలను కట్టుకుంటూ ఇంకా ఎక్కువ మొత్తంలో బ్యాంకుల నుండి రుణాలను పొందవచ్చునని చెప్పారు. ఆర్థిక అక్షరాస్యత అనగా డబ్బు సంపాదించడం పొదుపు చేయడం పెట్టుబడి పెట్టడం మ నిర్వహించడం వంటి అవగాహన కలిగి ఉండడం ఇది సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి బడ్జెట్ రూపొందించుకోవడానికిభవిష్యత్తు ఆర్థిక భద్రతను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.ప్రతి గ్రామంలో ఉన్న మహిళలందరికీ ఆర్థిక అక్షరాస్యత మీద బ్యాంకుల్లో ఇచ్చే రుణాల మీద అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత , ఏపిఎం శ్రీనివాసులు , అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ వెలుగు సిబ్బంది అంగన్వాడీ కార్యకర్త ఎస్తేరి, పొదుపు సంఘాల లీడర్స్ పాల్గొన్నారు.

# పోషక హారాన్ని తీసుకోవాలి!



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి కార్యకర్త బి. పద్మావతి అన్నారు. పట్టణంలోని యానాదిపాలెం అంగన్వాడి కేంద్రంలో గర్భవతుల నమోదు కార్యక్రమము బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పాలు, ఆకు కూరలు, గుడ్లు, తదితర వాటిని సకాలంలో ప్రతి ఒక్కరు తీసుకోవాలని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా సకాలంలో వ్యాక్సిన్ లను చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించాలి! డీఎస్పీ బాలసుబ్రమణ్యం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని డి.ఎస్.పి సిహెచ్ బాలసుబ్రమణ్యం అన్నారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశము బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన మెగా లోక్ అదాలత్ ఉన్నందున పెండింగ్ కేసులను గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఈసమావేశంలో సిఐలు అన్వర్ భాష, నరేష్ కుమార్, ఎస్ఐలు శివ నాగరాజు, బాలకృష్ణ, సుబ్బారావు, వెంకట్రావు, మరిది నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కర్లపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతుల నిర్మాణ ప్రారంభోత్సవం మంత్రి, ఎమ్మెల్యే ఇంటూరి



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,**రామాయపట్నం పోర్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పనులన్నీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు , పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తి చేసామని చెప్పారు. రామాయపట్నం పోర్టు భూసేకరణలో భాగంగా గుడ్లూరు మండలం లోని సాలిపేట పంచాయతీలోని కర్లపాలెం భూనిర్వాసితుల కోసం కొత్తగా నిర్మించబోయే ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ప్రారంభోత్సవం చేశారు. 371 మంది గ్రామస్తులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ రాజాబాబు, మారిటైమ్ బోర్డు సీఈవో అభిషేక్ కుమార్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే నాగేశ్వరరావు, దామచర్ల సత్య, అధికారులకు కాలనీవాసులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం, రామాయపట్నం పోర్టు గురించి అసలు పట్టించుకోలేదని, కేవలం వారి అవసరాల కోసమే హడావుడి చేశారని అన్నారు. ఆ పార్టీ నేతలు కోర్టులో కేసులు వేసిన కారణంగానే పనుల్లో ఆలస్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆ చిక్కుముడులను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ వచ్చామన్నారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో 75 శాతం పనులను పూర్తి చేసిందని, మిగిలిన 20 శాతం పనులను ఏడాది చివరికల్లా పూర్తి చేసి ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. దాదాపు 5 వేల కోట్ల రూపాయలతో రామాయపట్నం పోర్టు నిర్మాణం పూర్తి చేసుకుంటుందని, ఈ ప్రాంతమంతా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పోర్టు పూర్తయితే ప్రత్యక్షంగా 10 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. పోర్ట్ కోసం రైతులు తమ ఊరిని, భూములను త్యాగం చేశారని, వారి త్యాగాలను తమ ప్రభుత్వం మరిచిపోదన్నారు. కొత్తగా నిర్మించబోయే నిర్వాసితుల కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. సుమారు 41 కోట్ల రూపాయల ఖర్చుతో 371 మంది లబ్ధిదారులకు, 43 ఎకరాల విస్తీర్ణంలో కాలనీ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, రామాలయం, విద్యుత్ సౌకర్యం, ఇంటింటికి తాగునీరు, చుట్టూ ప్రహరీ నిర్మాణంతో కాలనీని చక్కగా తీర్చిదిద్దారని మంత్రి మెచ్చుకున్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల పట్టాలు అందజేశారు.మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రైవేటు లేఅవుట్ల కంటే, ప్రస్తుతం నిర్మిస్తున్న కాలనీ వాతావరణం చక్కగా ఉందన్నారు. రామాయపట్నం పోర్టు నిర్మాణంతో కందుకూరుతో పాటు కొండపి నియోజకవర్గంలో కొంత భాగం అభివృద్ధి చెందుతుందన్నారు. పోర్టు, బిపిసిఎల్, ఇండోసోల్, వాటి అనుబంధ పరిశ్రమల ద్వారా కందుకూరు నియోజకవర్గం త్వరలోనే సంపన్న నియోజకవర్గంగా మారబోతోందని సత్య అన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మారిటైం బోర్డు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఇళ్ల పట్టాలు పొందిన వారంతా త్వరలోనే ఇల్లు నిర్మించుకోవాలని కలెక్టర్ రాజాబాబుసూచించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నిర్వాసితుల కాలనీల నిర్మాణంలో సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి జనార్దన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీ ఎత్తున రాబోతున్నాయని, 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే వస్తాయని తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి మెరుగైన ప్యాకేజీ ఇచ్చేలా ఒప్పించానని చెప్పారు. భూములు ఇచ్చిన ఆవులవారిపాలెం, మొండివారిపాలెం, కర్లపాలెం, సాలిపేట గ్రామాలలోని 680 మంది లబ్ధిదారులకు, సుమారు 80 కోట్ల రూపాయల ఖర్చుతో 70 ఎకరాల విస్తీర్ణంలో కాలనీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.

కందుకూరు నియోజకవర్గంలో పలు రోడ్లు, వంతెనల నిర్మాణం గురించి సభలో ఆయన ప్రస్తావించారు. వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం వెళ్లే రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మన్నేరుపై మాచవరం, కలవళ్ళ దగ్గర వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే మత్స్యకారుల కోసం కర్లపాలెం దగ్గర జెట్టి నిర్మాణానికి 20 కోట్లు మంజూరయ్యాయని, అయితే జెట్టి పొడవును పెంచి నిర్మించాల్సిన అవసరం ఉందని వివరించారు. దీనికి మంత్రి జనార్దన్ రెడ్డి స్పందిస్తూ రాబోయే బడ్జెట్లో రోడ్లు, వంతెనల నిర్మాణానికి తగిన నిధులు కచ్చితంగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. జెట్టి పొడవు పెంచి నిర్మించేలా చర్యలు తీసుకుంటామని దామచర్ల సత్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జనిగర్ల నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, దామా మల్లేశ్వరరావు, పూరిమిట్ల గురునాథం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్ చాపల రమణయ్య, పార్టీ నేతలు పోకూరి రాంబాబు, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, షేక్ పెదబాబు, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం, మద్దసాని శ్రీను, వెంకటేశ్వర్లు, గద్దగుంట శ్రీను, ఆవుల రమణయ్య, ఆవుల శ్రీను, అట్లా కోటయ్య, చల్లా వేముల స్వామి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పై ప్రభుత్వానికి సానుకూలత ఉంది

## రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కే.పార్థసారథి

## ఏపీడబ్ల్యూ జెఎఫ్, ఏపీబిజెఏ ఆధ్వర్యంలో విజయవాడలో భారీ ప్రదర్శన సభ

**ఏపీ,విజయవాడ,మార్చ్ 04(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** జర్నలిస్టుల పట్ల తమ ప్రభుత్వానికి సానుకూలతే ఉందని వివిధ సందర్భాల్లో జిల్లాల్లో జర్నలిస్టు సంఘాల నాయకులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను చర్చిస్తుంటామని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తుంటామని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కే పార్థసారథి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "చలో విజయవాడ" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచీ పెద్ద సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు మహాత్మాగాంధీ రోడ్డు లోని రాఘవయ్య పార్క్ సెంటర్ నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీని ప్రదర్శించారు అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో "ఫెడరేషన్" రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర నాయకులు తెలిపిన ఆయా సమస్యలపై మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి యథాశక్తి కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. "జర్నలిస్టులను విస్మరించం నిర్లక్ష్యం చేయం" అని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకంలో అంతరం లేకుండా నిరవధికంగా కొనసాగేలా చూస్తానన్నారు. ఏడాదికి రెండుసార్లైనా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ ఐఎంఏ, పెద్ద ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి జర్నలిస్టులకు లబ్ధి కలిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధిని పెంచి ఫలాలు అందేలా కార్యాచరణ ఆలోచిస్తామని పేర్కొన్నారు.ఈ పథకానికి తాను వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయలు అందజేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు ఇంటి స్థలాల అభ్యర్థనను ప్రస్తావిస్తూ ఈ వరకే ఉన్న పథకంలో జర్నలిస్టుల్ని కలిపే విషయం సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడుల్ని ఖండించి తీరతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఉచితంగా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకున్నా మీడియాలో వస్తున్న వివిధ సమస్యలను ప్రభుత్వం చర్చిస్తుంటుందని మంత్రి తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లలో తరచూ ఫేక్ న్యూస్ వస్తున్నందున మిగతా జర్నలిస్టుల మీద కూడా కొంత విముఖత లేకపోలేదన్నారు.అబద్ధాల తప్పుడు వార్తల విషయంలో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కంటే ప్రజల సంక్షేమానికి ఎక్కువ మొత్తంలో కేటాయిస్తోంది ఆంధ్రప్రదేశేనని ఆయన చెప్పారు."ఫెడరేషన్" ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ "సేవ్ జర్నలిజం ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్" అని జర్నలిస్టుల జాతీయ సంఘం పేర్కొన్న అంశాన్ని తొలుత ప్రస్తావించారు. తమ సంఘంలో 7 వేల మందికి పైగా సభ్యులున్నారంటూ వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు.జర్నలిజం వృత్తి పెద్ద ప్రమాదంలో పడింది.జర్నలిస్టులకున్న కొద్దిపాటి చట్టాలను కూడా కేంద్రం రద్దు చేసింది. మాకు ఏ సదుపాయాలున్నాయో తెలియదు.జర్నలిస్టుల పరిస్థితులు అన్నింటినీ అధ్యయనం చేసేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది అని ఆంజనేయులు పేర్కొన్నారు. కొన్ని వార్తలు విషయంలో అప్పుడప్పుడు రాజకీయ నాయకులు మరికొన్ని సంఘ వ్యతిరేక శక్తుల నుండి దాడులు ఎదుర్కొన్న సందర్భాలు గతంలో ఉంటే ఇప్పుడు అధికారుల నుండే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి. కేసులు పెడుతున్నారు. నోటీసులు ఇస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలకు రూ. 3 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు పరిహారం అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం








కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.తొలుత "ఫెడరేషన్" ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం.బి.నాథన్ స్వాగతం పలుకుతూ
రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రధానంగా 14 సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కలిమిశ్రీ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. "ఫెడరేషన్", ఏపీ బీజేఏ,ఎన్ఏజే నాయకులు కొండయ్య, అమరయ్య,ఎం.శ్రీనివాసరావు,మంజరి,శాంతిశ్రీ,శీనుబాబు ఇంకా ఆ సంఘాల జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికను అలంకరించారు.మంత్రికి సమస్యలను వివరిస్తూ నాయకులు వినతిపత్రం అందించారు.తొలుత "కళారత్న" నాట్యగురు భాగవతుల సౌమ్య శిష్యులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతుల్ని విశేషంగా అలరించాయి. సౌమ్యను మంత్రి ద్వారా సన్మానించారు.నర్తకీమణులకు సర్టిఫికెట్లు అందించారు. ప్రజానాట్యమండలి గాయకులు అనిల్,కవి,అప్పన్న పాడిన అభ్యుదయ గీతాలు అలరించాయి. అద్భుత ప్రదర్శన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్,ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నుండి పెద్ద సంఖ్యలో "ఛలో విజయవాడ" కార్యక్రమానికి విచ్చేశారు. బస్సులు, రైళ్లు, కార్లు తదితర మార్గాల ద్వారా ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.పెన్షన్ సదుపాయం కల్పించాలి.మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి.జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలి.జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి తదితర నినాదాలతో మహాత్మా గాంధీ రోడ్డు మారుమోగింది. పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ రద్దీని అదుపు చేయడానికి ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి అనివార్యంగా రోప్ పార్టీని ఏర్పాటు చేయాల్సొచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ర్యాలీ చేయడం ఇటీవల కాలంలో ఇదే పేర్కొనదగినది. ర్యాలీకి సిఐటియు రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి తదితరులు మద్దతు పలికారు.ఫెడరేషన్ రాష్ట్ర నాయకులతోపాటు ఆయా జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు కార్యవర్గాలు,ఇతర సభ్యులు,మహిళలు సహా పెద్ద సంఖ్యలో పాల్గొనడం నగర ప్రజానీకాన్ని అబ్బురపరిచింది.

# మాచర్ల డివిజన్ లో ఘనంగా జరిగిన లైన్ మాన్స్ డే..

## ఉత్తమ అవార్డు అందుకున్న బెల్లంకొండ లైన్మెన్ శ్రీనివాసరావు..



**పల్నాడు జిల్లా,బెల్లంకొండ,మార్చ్ 04(క్రైం కౌంటర్ డెస్క్):** మాచర్ల డివిజన్ లో లైన్ మెన్ డే ని ఘనంగా జరుపుకున్నారు విద్యుత్ శ్యాఖ అధికారులు,కష్టపడి శ్రమించి ఎండానక వాననక, ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను చక్కచక్యంగా ఎదురుకుంటూ వాటిని సమన్వయంతో పరిష్కరించుకుంటూ బెల్లంకొండ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్న లైన్ మెన్ శ్రీనివాసరావు కు లైన్ మాన్ డే సందర్బంగా ఉత్తమ అవార్డును అందించారు విద్యుత్ శ్యాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూతలపాటి సింగయ్య. అయన చేతుల మీదుగా అవార్డు అందుకున్న లైన్ మాన్ శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. లైన్ మెన్ డే దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో మాచర్ల అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ జి.చంద్రశేఖర్,ఏ.రామయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,రామారావు, జె ఏ ఓ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్ మాచర్ల,సి హెచ్. కోటేశ్వరరావు, ఏ ఈ కమర్షియల్,ఏ. శ్రీశైలం ఏ ఈ టౌన్ మాచర్ల,మరియు మాచర్ల డివిజన్ లోని లైన్ ఇన్స్పెక్టర్స్, లైన్మెన్స్,ఏ ఎల్ ఎం లు , జూనియర్ లైన్మెన్స్,మరియు ఇతర సిబ్బంది పాల్గున్నారు.

# నివేదికలు సిద్ధం చేయండి

**క్రైం కౌంటర్ న్యూస్,** పెదవేగి, మార్చి 4:ప్రభుత్వపరంగా అందే రాయితీ లు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వివిధ రకాల బీమా ప?థకాల ద్వారా రైతులకు మేలు జరిగేందుకు ఈ--పంట సూపర్వైజర్ చెక్ రికార్డుల నిర్వహణలో పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్య మని, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో వరి పొలాల్లో ఈ-- పంట సూపర్వైజర్ చెక్ రికార్డులను బుధవారం క్షేత్రస్థాయిలో కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రస్తుత సీజన్లో ఉత్పత్తి స్థితిగతులపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా, సహాయ సంచాలకులు అనిలకుమారి, పెదవేగి తహసీల్దారు ఎస్డీ.భ్రమరాంబ, గ్రామ సర్పంచ్ గుంజా క్రీస్తుమణి మధుబాబు, ఉప సర్పంచ్ చింతమనేని శివగోపాల్, వ్యవసా యాధికారి సీహెచ్.శ్రీనివాస్, నీటిసంఘం అధ్యక్షుడు సత్యనారా యణ, రెవెన్యూ, వ్యవసాయ. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# సినిమా



## హీరోయిన్, పాటల్లేవు.. కట్ చేస్తే..

సూపర్ స్టార్ కృష్ణ నటించిన ఈనాడు చిత్రం మలయాళ చిత్రానికి రీమేక్‌గా రూపొందింది. ఈ చిత్రం గురించి పరుచూరి గోపాలకృష్ణ ఒక ఇంటర్వ్యూలో కీలక విషయాలు వెల్లడించారు. కృష్ణ మలయాళ ఒరిజినల్ చూసి, చిత్ర నిర్మాణం గురించి చర్చించారు. సినిమా చాలా బాగుందని చెప్పడమే కాకుండా, కృష్ణ ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. తొలుత కృష్ణ ఈ సినిమాలో హీరోగా శ్రీధర్‌ను లేదా మాదాల రంగారావును అనుకున్నారు. అయితే ఈ కథకు మీరే సరైన ఎంపిక అని రచయిత పరుచూరి గోపాలకృష్ణ సూచించారట. హీరోయిన్, పాటలు లేని ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారా అని కృష్ణ సందేహించినట్లు పరుచూరి తెలిపారు.

అల్లూరి సీతారామరాజు తన వందవ సినిమా ఎలా చరిత్ర సృష్టించిందో, 200వ చిత్రంగా ఈనాడు కూడా అదేవిధంగా నిలవాలని కృష్ణ ఆకాంక్షించారు. స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు, తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్చారు. ముఖ్యంగా ఒరిజినల్ వెర్షన్‌లో లేని కొన్ని ఫ్యామిలీ సీన్స్‌ను కథలోకి జోడించారు. ఈ మార్పులతో కూడిన స్క్రిప్ట్, రాసిన ప్రతి డైలాగ్ కృష్ణకు ఎంతగానో నచ్చాయి. తన 100వ సినిమా అల్లూరి సీతారామరాజు ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో, అదేవిధంగా తన 200వ సినిమా ఈనాడు కూడా చరిత్రలో నిలిచిపోవాలని కృష్ణ ఆకాంక్షించారు. ఆయన ఆకాంక్షించినట్టే, ఈనాడు అసాధారణ విజయం సాధించింది. రాజకీయ నేపథ్యంలో సాగే ఈ చిత్రం కృష్ణ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ముఖ్యంగా క్లైమాక్స్ సీన్‌లో కృష్ణ ఉద్వేగభరితమైన నటనకు బెజవాడ థియేటర్లు హోరెత్తిపోయాయని పరుచూరి గోపాలకృష్ణ గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం కేవలం కమర్షియల్‌గానే కాకుండా, కృష్ణ నటనకు విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇది తెలుగు సినిమా చరిత్రలో ఒక అరుదైన, సంచలనాత్మక విజయంగా నమోదైంది.





## వేసవిలో రోజూ ఈ జ్యూస్ తాగారంటే..

బత్తాయి పండ్లు అంటే మీకు ఇష్టమా? తప్పకుండా ఇవి తెలుసుకోవాల్సిందే. నిజానికి బత్తాయి పండ్లతో తయారుచేసిన రసాన్ని తాగడం శరీరానికి ఎంతో మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ రసంలో ఉండే అద్భుతమైన గుణాలు డిహైడ్రేషన్ సమస్యల నుంచి విముక్తి కలిగించేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా ఈ రసంలో విటమిన్ సితో పాటు ఎన్నో రకాల విటమిన్లు లభిస్తాయి. ఇది జీర్ణ క్రియను మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. స్వీట్ లైమ్‌లో సహజ చక్కెరలు, గ్లూకోజ్, ఫ్రుక్టోజ్ ఉంటాయి. ఇవి శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. ఎండలో బయట తిరిగి వచ్చినప్పుడు ఒక గ్లాస్ మోసంబి రసం తాగితే అలసట తగ్గి ఉత్సాహం వస్తుంది. విపరీతమైన ఎండల కారణంగా శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది.

మోసంబి రసం తాగడం వల్ల ఎలక్ట్రోలైట్స్ సమతుల్యం మెరుగుపడుతుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి హీట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా మలబద్ధకంతో పాటు అజీర్తి వంటి సమస్యలతో బాధపడేవారు రోజు ఉదయాన్నే బత్తాయి పండ్ల రసాన్ని తాగాల్సి ఉంటుంది. ఈ రసాన్ని తాగడం వల్ల అలసట వంటి సమస్యలు కూడా పూర్తిగా దూరమవుతాయి. అలాగే ఇందులో ఉండే అద్భుతమైన గుణాలు చర్మాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడతాయి.

స్వీట్ లైమ్‌లో విటమిన్ జ అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవిలో వచ్చే జలుబు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. అలాగే చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆహారం తిన్న తర్వాత ఒక గ్లాస్ రసం తీసుకుంటే అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు శుభ్రంగా ఉండేందుకు ఇది సహజ మార్గం. వేసవిలో చర్మం మసకబారడం, ట్యానింగ్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి కాంతిని పెంచుతాయి. క్రమం తప్పకుండా మోసంబి రసం తాగడం వల్ల చర్మానికి సహజ కాంతి వస్తుందిస్వీట్ లైమ్ జ్యూస్‌లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. చక్కెర లేకుండా తీసుకుంటే బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. డైట్‌లో ఉన్నవారికి ఇది మంచి ఆప్షన్. సమ్మర్‌లో కూల్ డ్రింక్స్‌కు బదులుగా సహజమైన స్వీట్ లైమ్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. శరీరానికి తేమను అందించడంతో పాటు, శక్తి, రోగనిరోధక శక్తి, చర్మ కాంతివంతంగా ఉంచడంలో ప్రయోజనాలను అందిస్తుంది. అయితే చక్కెర ఎక్కువగా కలపకుండా, తాజాగా తయారుచేసిన జ్యూస్ తాగడం ఉత్తమం.



## వాత, పిత్త దోషాలకు పవర్‌ఫుల్ ఛూమంత్రం..

వాము (ూాయిఝుఅఅ)లో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. ఇది వాస్తవానికి మన వంటింటిలో సర్వసాధారణంగా కనిపించే ఒక మసాలా దినుసు.. వాము, అనేక ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం. దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో జరిగే మార్పులు ఆశ్చర్యకరంగా ఉంటాయి. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం.. వాము "వాతపిత నాశకారి". అంటే ఇది శరీరంలోని వాత, పిత్త దోషాలను సమతుల్యం చేస్తుంది. వాతం అంటే గ్యాస్ సమస్యలు, పిత్తం అంటే ఎసిడిటీ.. ఈ రెండు సమస్యలను వాము సమర్థవంతంగా తగ్గించగలదు. ఈ సమస్యలు ఉన్నవారు వాము నీటిని తీసుకోవడం ఉత్తమం.. ఇది.. జీర్ణక్రియను మెరుగుపరచడం, గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగితే జలుబు, దగ్గు, బరువు తగ్గడం, రోగనిరోధక శక్తి పెంచడంలో సహాయపడుతుంది. ఇది మెరుగైన జీవక్రియ, గుండె ఆరోగ్యం, డెటాక్సిఫికేషన్‌కు కూడా దోహదపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

వాత దోషం, దాని ప్రభావాలు:

శరీరంలో వాతం (గ్యాస్) అధికమైనప్పుడు, అది కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ గ్యాస్ శరీరంలోని బలహీనమైన అవయవాలపై ప్రభావం చూపుతుంది, నొప్పిని కలిగిస్తుంది. ముఖ్యంగా, దెబ్బతిన్న లేదా నొప్పి ఉన్న భాగాలలో గ్యాస్ పేరుకుపోయి నొప్పిని తీవ్రతరం చేస్తుంది. వాము గ్యాస్‌ను తగ్గించడం ద్వారా ఈ రకమైన నొప్పుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

పిత్త దోషం, దాని ప్రభావాలు:ఎసిడిటీ (పిత్త దోషం) కూడా అనేక ఆరోగ్య సమస్యలకు మూలం. గొంతులో మంట, కడుపు నొప్పి, అజీర్ణం, నులిపురుగులు, మధుమేహం, అధిక రక్తపోటు వంటి 80% అనారోగ్యాలు ఎసిడిటీతో ముడిపడి ఉన్నాయని ఆయుర్వేదం చెబుతుంది. వాము ఎసిడిటీని తగ్గించడం ద్వారా ఈ సమస్యలన్నింటినీ నియంత్రించడంలో సహాయపడుతుంది. అసిడిటీ తగ్గినప్పుడు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదం కూడా తగ్గుతుంది.

వామును ఎలా తీసుకోవాలి? వామును నీటిలో, పాలలో, కొద్దిగా ఉప్పుతో కలిపి, కూరలలో, మజ్జిగలో -- ఇలా అనేక విధాలుగా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అయితే, అత్యంత ప్రభావవంతమైన పద్ధతి రాత్రిపూట వాము నీటిని తయారుచేసి ఉదయాన్నే తాగడం.. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ వాము వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే నిద్రలేవగానే, బ్రష్ చేయకుండానే, ఆ నీటిని తాగి, నానబెట్టిన వాము గింజలను నమిలి మింగాలి. వాము నీటి అద్భుత ప్రయోజనాలు: బరువు తగ్గుదల: ఈ పద్ధతిని క్రమం తప్పకుండా పాటిస్తే, అనవసరమైన పొట్ట కొవ్వు (బెల్లీ ఫ్యాట్), బరువు తగ్గుతుంది.

## వన్డే ప్రపంచ కప్ 2027:

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026 ముగిసిన తర్వాత బీసీసీఐ తన దృష్టిని మొత్తం 2027లో జరగనున్న వన్డే ప్రపంచ కప్ వైపు మళ్లించనుంది. టీమిండియా వెటరన్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. రానున్న వన్డే వరల్డ్ కప్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ వీరిద్దరి కోసం ఓ కీలక ప్రణాళిక సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి.ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో టీమిండియా న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. షెడ్యూల్ ప్రకారం అక్కడ ఐదు టీ20లు, రెండు వన్డేలు, రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే టీ20 సిరీస్‌ను తగ్గించి.. వన్డే సిరీస్‌లో అదనంగా రెండు మ్యాచ్‌లు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. వన్డే ప్రపంచ కప్ సమీపిస్తోన్న తరుణంలో రోహిత్, విరాట్ కోసం బీసీసీఐ ఈ మార్పు చేయనుందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

ఈ ఆలోచన ఎవరిదంటే..

ఈ ప్రతిపాదనను న్యూజిలాండ్ క్రికెట్ బోర్డే బీసీసీఐకి పంపినట్లు తెలుస్తోంది. వన్డే మ్యాచ్‌లు పెరిగితే రోహిత్, విరాట్ లాంటి స్టార్ ప్లేయర్లు ఎక్కువగా మైదానంలో ఉండే అవకాశం ఉంటుంది. దీంతో టీవీ రేటింగ్స్, స్పాన్సర్ల ఆదాయం కూడా పెరుగుతుందని న్యూజిలాండ్ భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా త్వరలోనే కొత్త షెడ్యూల్‌ను ఖరారు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ఏడాది టీమిండియా.. జూన్‌లో అఫ్గానిస్తాన్, జులైలో ఇంగ్లండ్, ఆ తర్వాత వెస్టిండీస్, ఏడాది చివరిలో శ్రీలంక జట్లతో వన్డే సిరీస్‌లు ఆడనుంది. సిరీస్‌లన్నీ వరల్డ్ కప్‌నకు సన్నాహకంగా ఉపయోగపడనున్నాయి.



## వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన నంబర్‌వన్

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత మహిళా జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన అగ్రస్థానానికి దూసుకువచ్చారు. దుబాయ్‌లో మంగళవారం ఈ ర్యాంకులను విడుదల చేశారు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఆమె రాణించడంతో 790 రేటింగ్ పాయింట్లతో నంబర్‌వన్ స్థానాన్ని ఆమె కైవసం చేసుకున్నారు. దీంతో దక్షిణాఫ్రికా బ్యాటర్ లారా వోల్‌వార్ట్ రెండో స్థానానికి పడిపోయారు. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 9వ స్థానంలో, జెమీమా రోడ్రిగ్స్ 12వ స్థానంలో ఉన్నారు. బౌలింగ్‌లో దీప్తి శర్మ 10వ స్థానంలో నిలవగా, ఆల్‌రౌండర్ల జాబితాలోనూ ఆమె పదో స్థానంలో ఉంది.



## నేడు ఇంగ్లండ్‌తో తలపడనున్న భారత్ క్రికెట్ టీం

టీ20 ప్రపంచకప్ 2026లో అసలు సిసలైన పోరుకు రంగం సిద్ధమైంది. రేపు ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరగనున్న రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, రెండుసార్లు విజేత అయిన ఇంగ్లండ్‌తో తలపడనుంది. క్రికెట్‌లోని ఈ చిరకాల ప్రత్యర్థులు టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో వరుసగా మూడోసారి అమీతుమీ తేల్చుకోనుండటంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.గత రెండు టోర్నీల చరిత్రను పరిశీలిస్తే ఈ మ్యాచ్ ప్రాధాన్యత మరింత పెరుగుతుంది. 2022, 2024 ప్రపంచకప్‌లలో భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన సెమీఫైనల్‌లో గెలిచిన జట్టే చివరికి ట్రోఫీని ముద్దాడింది. ఈ నేపథ్యంలో ఈసారి కూడా అదే సెంటిమెంట్ పునరావృతం అవుతుందా? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com